క్లుప్తంగా

వైవీ, విజయసాయిరెడ్డిని కలిసిన 'జంకె'



వైవీని సన్మానిస్తున్న జంకె వెంకటరెడ్డి

మార్కాపురం: టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, వైఎస్సార్ సీపీ అనుబంధ విభాగాల అధ్యక్షుడు, రాజ్యసభ ఎంపీ వి.విజయసాయిరెడ్డిని బుధవారం తాడేపల్లిలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా రాజకీయాలపై చర్చించారు. అనంతరం వారిని జంకె సన్మానించారు.

సమస్యలు పరిష్కరించడమే జగనన్న సురక్ష ఉద్దేశం

రాచర్ల: ప్రజలకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయడంతో పాటు ప్రజా సమస్యలను పరిష్కరించడమే జగనన్న సురక్ష ముఖ్య ఉద్దేశమని ఎంపీపీ షేక్.ఖాశింబి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం యడవల్లి, గుడిమెట్ట సచివాలయ ఉద్యోగులకు, గ్రామ వలంటీర్లకు జగనన్న సురక్ష కార్యక్రమంపై రెండో రోజు ఏర్పాటు చేసిన శిక్షణ తరగతులకు ముఖ్యఅతిథిగా మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీవో కే.కవితా చౌదరి, తహసీల్దార్ ఎమ్.దిలీప్ కుమార్, అనుమలవీడు, ఆకవీడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు షేక్.ఖాదర్‌బాష, కమలాదేవి, మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఇద్దరు వీఆర్‌ఓలు బదిలీ

తాళ్లూరు: మండలంలోని బొద్దికూరపాడు, తురకపాలెం వీఆర్‌ఓలను బదిలీ చేస్తూ కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. శివరామపురం వీఆర్‌ఓగా బొద్దికూరపాడు వీఆర్‌ఓ నాగేశ్వరరావును, నాగంబొట్లపాలెం వీఆర్‌ఓగా తురకపాలెం వీఆర్‌ఓ పమిడి ఘంటం చంద్రశేఖర్‌రావును నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

గురిజేపల్లిలో నేడు గడప గడపకు మన ప్రభుత్వం

యర్రగొండపాలెం: మండలంలోని గురిజేపల్లిలో గురువారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కొప్పర్తి చిన్న ఓబులరెడ్డి తెలిపారు. సాయంత్రం 4 గంటలకు నిర్వహించే ఈ కార్యక్రమంలో రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పాల్గొంటారని చెప్పారు. అన్ని శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని ఆయన కోరారు.

వై.పాలెంలో ఓ మోస్తరు వర్షం

యర్రగొండపాలెం: నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో బుధవారం ఓ మోస్తరు వర్షం కురిసింది. యర్రగొండపాలెంలో దాదాపు అరగంటపాటు వర్షం పడింది. పుల్లలచెరువు, పెద్దారవీడు, పెద్దదోర్నాల, త్రిపురాంతకం మండలాల్లో అక్కడక్కడా వర్షం కురిసింది.

ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందాలి

బేస్తవారిపేట: అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించాలని ఎంపీడీఓ ఎస్ చెన్నకేశవరెడ్డి అన్నారు. మండలంలోని గలిజేరుగుళ్ల సచివాలయంలో బుధవారం గలిజేరుగుళ్ల, ఎంపీ చెరువు, జేసీ అగ్రహారం, అక్కపల్లె సచివాలయ సిబ్బంది, వలంటీర్లతో జగనన్న సురక్ష పథకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈనెల 23 నుంచి జూలై 23వ తేదీ వరకు కార్యక్రమం జరుగుతుందన్నారు. వలంటీర్లు ప్రతి గృహాన్ని సందర్శించాలని, సమస్యలను గుర్తించాలన్నారు. సమస్యలకు సంబంధించిన డాక్యుమెంట్లు యాప్‌లో నమోదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

గుండెపోటుతో పంచాయతీ కార్యదర్శి మృతి

బేస్తవారిపేట: మండలంలోని నేకునాంబాద్ పంచాయతీ కార్యదర్శి సయ్యద్ ఖాశింహుస్సేని (55) గుండెపోటుతో బుధవారం మృతిచెందాడు. కంభం అర్బన్‌కాలనీలోని నివాస గృహం మెట్లు దిగుతూ గుండెపోటుకు గురయ్యాడు. ఎంపీడీఓ చెన్నకేశవరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది ఖాశింహుస్సేని భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

విద్యార్థులకు జేవీకే కిట్లు పంపిణీ

కొనకనమిట్ల: మండలంలోని గనివానిపాడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బుధవారం జేవీకే కిట్లు పంపిణీ చేశారు. సర్పంచ్ పాలూరి లక్ష్మీసాంబ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. నాడు–నేడుతో పాఠశాలల రూపురేఖలు మార్చి, విద్యార్థుల కోసం ఎన్నో పథకాలను సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అమలు చేస్తున్నారని కొనియాడారు. విద్యార్థులు చదువులో రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం రామలింగయ్య, కమిటీ చైర్మన్ చిరుగూరి మరియదాసు, సభ్యులు పాలూరి కాశయ్య, వెంకటసుబ్బయ్య, ఆకుమళ్ల పెద కాశయ్య, సీహెచ్ కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యోగాతో మానసిక ప్రశాంతత



గొట్లగట్టు జెడ్పీ పాఠశాలలో యోగా సాధన

కొమరోలు: యోగా చేయడం వలన మానసిక ప్రశాంత లభిస్తుందని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ విజయానంద్ తెలిపారు. ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా బుధవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థినీ విద్యార్థులకు యోగాసనాలు వేయించి యోగా, ప్రాముఖ్యత గురించి వివరించారు. జాతీయ సేవా పథకం ప్రోగ్రామ్ ఆఫీసర్ అబ్బూరి అల్లూరయ్య, అధ్యాపకులు పాల్గొన్నారు.

కంభంలో..

కంభం: అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని బుధవారం మాజీసైనికుల కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వజూనియర్ కళాశాల పీడీ మురళి పాల్గొని యోగా వలన కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మాజీ సైనికులు వలి, తలపాటి అంకయ్య, వెంకటయ్య, పోలయ్య, పుల్లయ్య, పాండు, కొండయ్య, నాగిరెడ్డి, రోషిరెడ్డి, మౌలాలి, తదితరులు పాల్గొన్నారు.

యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం

మార్కాపురం: మార్కాపురం పట్టణంలోని విద్యా సంస్థల్లో బుధవారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో యోగా శిక్షకులు పి.రామకృష్ణ, తర్లుపాడు హెచ్‌ఎం సుధాకర్, రంగయ్య, జింకల రాంగోపాల్, నాదెళ్ల చంద్రమౌళి మాట్లాడుతూ.. మానసిక, శారీరక ఆరోగ్య రక్షణకు యోగా ఎంతో అవసరమన్నారు. జార్జి కళాశాలలో ప్రిన్సిపాల్ రాజాబాబు, మస్తానయ్య, కిట్స్ కళాశాలలో కరస్పాండెంట్ కృష్ణ చైతన్య, ప్రిన్సిపల్ కృష్ణారెడ్డి, ఏఓ ప్రభాకర్, జార్జి ఫార్మసి కళాశాలలో డాక్టర్ ఆదిమూలపు సతీష్, ఫిజికల్ డైరెక్టర్ శివ, వీహెచ్‌ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఉషా ఈశ్వరన్, ఓంసాయివికాస్‌లో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

తర్లుపాడు: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో యోగా కార్యక్రమానికి జెడ్పీటీసీ వెన్నా ఇందిరా హనుమారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థి దశనుండే యోగా నేర్చుకోవాలని సూచించారు. యోగా ఆకారంలో విద్యార్థులు మానవహారంగా ఏర్పడ్డారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ రూ.5 వేల విలువైన క్రీడా సామగ్రిని హెచ్‌ఎం సుధాకర్‌కు అందజేశారు. వైద్యశాలలో డాక్టర్ ప్రతిభ, డాక్టర్ సింధూజ, సూపర్‌వైజర్లు నగేష్, అనీల్, తులసీప్రసాద రావు తదితరులు పాల్గొన్నారు.

కొనకనమిట్ల: మండలంలోని గొట్లగట్టు జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం ఎన్‌వీ సుధారాణి, కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపాల్ రాఘవ సురేఖ ఆధ్వర్యంలో బుధవారం యోగా దినోత్సవం నిర్వహించారు. యోగా సాధనతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలను వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పీఎంసీ సభ్యులు పాల్గొన్నారు.

తాళ్లూరు: ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని తాళ్లూరు, తూర్పుగంగవరం యోగాలయం ఆధ్వర్యంలో శ్రీరామ్ గురూజీ శిష్యులు తూర్పుగంగరం ఆంజనేయ స్వామి గుడి వద్ద నుంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు మాట్లాడుతూ యోగా సాధనతో ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత వస్తుందని అన్నారు. మాజీ వైస్ ఎంపీపీ ఐ.రమాదేవి, ఏఈు వీరబ్రహ్మం పాల్గొన్నారు.

ఘనంగా యోగా దినోత్సవం

త్రిపురాంతకం: సేవాభారతి ఆధ్వర్యంలో యోగా డేను బుధవారం ఘనంగా నిర్వహించారు. త్రిపురాంతకం శ్రీవాసవి అమ్మవారి ఆలయం వద్ద యువకులు యోగా డే నిర్వహించగా, యోగా ప్రముఖ్ నాగబ్రహ్మచారి పాల్గొని మాట్లాడారు. యోగాసనాలు, సూర్యనమస్కారాలు చేశారు. త్రిపురాంతకం జెడ్పీ ఉన్నత పాఠశాలలో కూడా విద్యార్థులు యోగా డేను ఘనంగా నిర్వహించారు.



తర్లుపాడు:క్రీడా సామగ్రిని అందిస్తున్న జెడ్పీటీసీ వెన్నా ఇందిర



కొమరోలు : యోగా చేస్తున్న విద్యార్థులు



మార్కాపురం: యోగాసనాలు వేస్తున్న విద్యార్థులు



తూర్పుగంగవరంలో ర్యాలీ నిర్వహిస్తున్న మహిళలు



త్రిపురాంతకంలో యోగా డేలో పాల్గొన్న యువకులు

భూసార పరీక్షలతో లాభసాటి సాగు

పొదిలి రూరల్: రైతులు విధిగా భూసార పరీక్షలు చేయించుకోవడం ద్వారా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవచ్చని ఏఓ ఎస్‌కే జైనులాబ్దిన్ పేర్కొన్నారు. బుధవారం పొదిలి మండలంలోని 32 రెవెన్యూ గ్రామాలు, 17 రైతు భరోసా కేంద్రాల పరిధిలో సుమారు 1000 మట్టి నమూనాలను సేకరించి పరీక్షల నిమిత్తం ప్రయోగశాలకు పంపినట్లు తెలిపారు. భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల వాడితే పెట్టుబడి వ్యయాన్ని తగ్గించుకోవచ్చన్నారు. కౌలు కార్డు కోసం వీఆర్వోలను సంప్రదించాలని రైతులకు సూచించారు. ఈకేవైసీ లేని వారికి పీఎం కిసాన్ నగదు ఖాతాల్లో జమకాదని చెప్పారు. మండలంలో 1487 మంది రైతులు ఈకేవైసీ చేయించుకోవాల్సి ఉందన్నారు.

కొనకనమిట్ల: మండలంలోని వద్దిమడుగు గ్రామంలో వ్యవసాయశాఖ సిబ్బంది బుధవారం మట్టి నమూనాలు సేకరించారు., భూసార పరీక్షలతో కలిగే ప్రయోజనాలను ఏఓ ప్రసన్న రంగలక్ష్మి రైతులకు వివరించారు. మండలంలో ఇప్పటి వరకు 950 మట్టి నమూనాలు సేకరించినట్లు ఏఓ తెలిపారు.

వర్షంతో ఊరట

తాళ్లూరు: నైరుతి రుతుపవనాలు ప్రవేశించటంతో తాళ్లూరు మండల పరిసర ప్రాంతాల్లో మోస్తారు నుంచి భారీ వర్షం కురిసింది. ఉక్కపోత, ఎండతో అల్లాడిపోతున్న ప్రజలు ఈ వర్షంతో వేసవి ఎండల నుంచి ఉపశమనం లభిస్తుందని ఆశిస్తున్నారు.

క్విజ్ విజేతలకు బహుమతుల ప్రదానం

మార్కాపురం టౌన్: విద్యార్థుల్లో సృజనాత్మక శక్తిని వెలికితీసేందుకు ఆర్బీఐ క్విజ్ పోటీలు నిర్వహించడం అభినందనీయమని ఎంఈఓ రాందాస్‌నాయక్ పేర్కొన్నారు. స్థానిక జెడ్పీ హైస్కూల్లో బుధవారం క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. విజేతలకు వరుసగా రూ.5 వేలు, రూ.4 వేలు, రూ.3 వేలు అందజేశారు. పోటీలో పాల్గొన్న ప్రతి విద్యార్థికి కన్సోలేషన్ బహుమతిగా రూ.250ను ఎంఈఓ రాందాస్‌నాయక్, యూనియన్ బ్యాంకు మేనేజర్ శివకుమార్‌రెడ్డి అందించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం చంద్రశేఖర్‌రెడ్డి, ప్రోగ్రామ్ ఇన్‌చార్జ్ ఎస్.వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు జీఎల్ రమేష్‌బాబు, ప్రభాకర్‌రెడ్డి, వీరారెడ్డి, పిచ్చిరావు, రత్నరాజు, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

జీపీఎస్ అమలుపై ఆర్టీసీ ఉద్యోగుల హర్షం

గిద్దలూరు రూరల్: ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి, జీపీఎస్ అమలు చేయడంపై వైఎస్సార్ ఎంప్లాయీస్ యూనియన్ గిద్దలూరు డిపో చైర్మన్ సీ.హెచ్ నాగేశ్వర రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. జూన్ నెల 19, 20 తేదీల్లో ఒక్కొక్క ఆర్టీసీ ఉద్యోగికి రూ.20 వేల నుంచి రూ.70 వేల వరకు అకౌంట్లలో జమైందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థులకు అవార్డుల ప్రదానం

దొనకొండ: స్థానిక స్థానిక కస్తూరిబా గాంధీ గురుకుల పాఠశాలలో బుధవారం జగనన్న ఆణిముత్యాల కార్యక్రమం ప్రత్యేకాధికారి అరుణకుమారి అధ్యక్షతన నిర్వహించారు. ఎంఈఓ ఎన్.సాంబశివ రావు ముఖ్య అతిథిగా మాట్లాడారు. జిల్లాలోని కస్తూరిబా గాంధీ విద్యాలయాల్లో 2వ స్థానంలో దొనకొండ కేజీబీవీ సాధించటం గర్వ కారణమని కొనియాడారు. మొదటి మూడు స్థానాల్లో నిలిచిన దుగ్గెంపూడి కీర్తిక, మేకల కృష్ణ, చేరెడ్డి కోటేశ్వరీలకు ఎంఈఓ చేతుల మీదుగా మెడల్స్, సర్టిఫికెట్లు, నగదు అందజేశారు.

ప్రజాసమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం



మాట్లాడుతున్న ఎంపీపీ చేగిరెడ్డి తులశమ్మ

కంభం: ప్రజాసమస్యలు పరిష్కరించి అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందాలన్న లక్ష్యంతో ప్రవేశ పెట్టిన కార్యక్రమమే జగనన్న సురక్ష పథకం అని ఎంపీపీ చేగిరెడ్డి తులశమ్మ అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం జగనన్న సురక్షపై వలంటీర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వలంటీర్లందరూ బాధ్యతగా పనిచేసి ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో సయ్యద్ మస్తాన్‌వలి, జెడ్పీటీసీ సభ్యురాలు కొత్తపల్లి జ్యోతి, కందులాపురం సర్పంచ్ బత్తుల తిరుపాలమ్మ (రజని), హజరత్‌గూడెం సర్పంచ్ మహబూబ్‌పీరా, ఈఓపీఆర్డీ విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌బీఐ క్విజ్ పోటీలు

బేస్తవారిపేట: స్థానిక జెడ్పీ బాలుర హైస్కూల్‌లో ఆర్‌బీఐ అఖిలభారత క్విజ్ పోటీలను ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. మండలంలోని మూడు జెడ్పీ హైస్కూల్స్‌లోని విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ప్రతిభకనబరిచిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హైస్కూల్ హెచ్‌ఎం ఎంఎస్ శర్మ, ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ కే రామ్‌కుమార్, సిబ్బంది క్రిష్ణవేణి పాల్గొన్నారు.

కొమరోలులో..

కొమరోలు: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అఖిల భారత స్కూల్ క్విజ్ పోటీలు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి సౌజన్యంతో నిర్వహించారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొమరోలు శాఖ ఆధ్వర్యంలో అఖిల భారత స్కూల్ క్విజ్ పోటీలు కొమరోలు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నిర్వహించి విజేతలకు బహుమతులు అందచేశారు. ముందుగా క్విజ్ పోటీలను మండల విద్యాశాఖాధికారులు కావడి వెంకటేశ్వర్లు, వెంకటరత్నం ప్రారంభించారు. కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయుడు విశ్వరూపాచారి పాల్గొన్నారు.

వీఆర్‌ఏ మృతికి నివాళి

గిద్దలూరు రూరల్: మండలంలోని కంచిపల్లి గ్రామ వీఆర్‌ఏగా పని చేస్తున్న షేక్ దస్తగిరి సాహెబ్ మంగళవారం అనారోగ్యంతో మరణించారు. వీఆర్‌ఏ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు ఆంజనేయులు, శ్రీను, శుంకుల అల్లూరయ్యలు వీఆర్‌ఏ మృతదేహం వద్ద నివాళులర్పించారు. అతని కుటుంబ సభ్యులకు మట్టి ఖర్చుల కింద రూ.15 వేలు అందజేశారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

గిరిజన మహిళలకు పౌష్టికాహారం అందజేత

మార్కాపురం టౌన్: పశ్చిమ ప్రకాశంలోని 11 మండలాల్లోని 120 మంది గిరిజన మహిళలకు జీసస్ లవ్స్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో పౌష్టికాహారాన్ని రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్, మున్సిపల్ కౌన్సిలర్ డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ, డెంటల్ డాక్టర్ హీనా అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మినిస్ట్రీ వ్యవస్థాపకులు బిషప్ గుర్రం శేఖర్‌ను అభినందించారు. గిరిజనులకు ఏడాదిపాటు పోషకాహారాన్ని అందిస్తామని గుర్రం శేఖర్ తెలిపారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు బెన్నీ, సునీత, రోజ్‌లిడియా, లాయర్ ఝాన్సీ రాణి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సహకారంతో సమస్యల పరిష్కారం



మాట్లాడుతున్న ఎంపీపీ భూలక్ష్మి, పక్కన జెడ్పీటీసీ వెన్నా ఇందిర

తర్లుపాడు: మండలంలో సమస్యలను ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి సహకారంతో పరిష్కరిస్తానని ఎంపీపీ భూలక్ష్మి రామసుబ్బారెడ్డి పేర్కొన్నారు. బుధవారం తర్లుపాడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆమె సమాధానమిచ్చారు. గ్రామాల్లో పలు సమస్యలు తన దృష్టికి వచ్చాయని, ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానన్నారు. జెడ్పీటీసీ వెన్న ఇందిర మాట్లాడుతూ.. సమావేశానికి సమగ్ర సమాచారంతో రావడంతోపాటు సమయపాలన పాటించాలని అధికారులకు సూచించారు. ఏఓ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు అందుబాటులో ఉన్నాయని, యంత్రసేవా పథకం ద్వారా అందించిన ట్రాక్టర్లు రైతులు ఉపయోగించుకునేలా సర్పంచ్‌లు, ఎంపీటీసీలు అవగాహన కల్పించాలని కోరారు. జగనన్న కాలనీల్లో లబ్ధిదారులు ఇళ్లు నిర్మించుకునేలా ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని హౌసింగ్ ఏఈు నిర్మల్‌బాబు విజ్ఞప్తి చేశారు. కాగా పోతలపాడు సర్పంచ్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. పోతలపాడు–రాగసముద్రం మధ్య అటవీ భూమి ఉందని, అనుమతులు ఇప్పిస్తే రోడ్డు వేస్తామన్నారు. ఎంపీడీవో నరసింహులు, తహశీల్దార్ వరకుమార్, డాక్టర్ సింధూజ, వివిధ శాఖల ఉన్నతాధికారులు, అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్‌ల పంపిణీ

కంభం: కంభం–3 సచివాలయ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్ లను సర్పంచ్ పల్నాటి బోడయ్య, ఎంపీటీసీ ఆనంద్ ప్రదీప్ చేతులమీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో సచివాలయ కార్యదర్శి వెంకటేశ్వర రెడ్డి, అంగన్‌వాడీ టీచర్ జస్వంతి, మహిళా పోలీస్ ప్రశాంతి, తదితరులు పాల్గొన్నారు.

లైసెన్స్ లేకుండా ఎరువులు, విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

రాచర్ల: లైసెన్స్ లేకుండా ఎరువులు, విత్తనాల వ్యాపారాలు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని గిద్దలూరు ఏడీఏ డి.బాలాజీనాయక్ అన్నారు. మండల కేంద్రంలోని రాచర్ల–2 రైతు భరోసా కేంద్రంలో మండలంలోని విత్తనాలు, ఫర్టిలైజర్లు, ఎరువుల డీలర్లకు బుధవారం ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లైసెన్స్ కలిగిన డీలర్లు తమ షాపుల ఎదుట గోడకు అంటించాలన్నారు. స్టాక్ రిజిస్టర్, ఎప్పటికప్పుడు సరిచూసుకోవాలని వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారి షేక్.అబ్దుల్ రఫీక్, విత్తనాలు, ఫర్టిలైజర్స్, ఎరువుల డీటర్ల అసోసియేషన్ ప్రెసిడెంట్ జి.రంగస్వామి రెడ్డి, బి.కాశయ్య, పగిడి ఆది నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జాబ్‌మేళాకు విశేష స్పందన

కంభం: స్థానిక వాసవీ డిగ్రీ కళాశాలలో బుధవారం ఐసీఐసీఐ బ్యాంక్ వారు నిర్వహించిన మెగా జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. నియోజకవర్గంలో 515 మంది రిజిస్ట్రేషన్‌లు చేసుకోగా 270 మంది ఇంటర్వ్యూకు హాజరయ్యారు. మూడు విధాలుగా నిర్వహించిన ఇంటర్వ్యూ ప్రక్రియలో 21 మందిని ఎంపిక చేసుకున్నారు. ఎంపికైన వారికి 21 రోజుల పాటు ఆన్‌లైన్ ద్వారా బ్యాంక్ కార్యకలాపాలపై శిక్షణ ఇచ్చి శిక్షణ పూర్తయిన వెంటనే ఐసీఐసీఐ బ్యాంక్ ద్వారా నియామక పత్రాలు అందిస్తారని బ్యాంక్ హెచ్‌ఆర్ కిరణ్ తెలిపారు. కార్యక్రమంలో వాసవీ విద్యాసంస్థల కరస్పాండెంట్ గోళ్ల సుబ్బరత్నం, ప్రిన్సిపాల్ కె.రాము, ప్రాంగణ ఎంపిక విభాగాధిపతి రవిబాబు, బ్యాంక్ ప్రతినిధులు పాల్గొన్నారు.

పశుపోషకులకు వరం.. వైఎస్సార్ పశు బీమా పథకం

● జిల్లా పశుసంవర్థక శాఖ జేడీ బేబిరాణి



మాట్లాడుతున్న పశుసంవర్థక శాఖ జేడీ బేబిరాణి

పొదిలి రూరల్: రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అమలు చేస్తున్న వైఎస్సార్ పశు బీమా పథకం పశు పోషకులకు వరమని జిల్లా పశుసంవర్థక శాఖ జేడీ కె.బేబిరాణి పేర్కొన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పొదిలి, మర్రిపూడి, కొనకనమిట్ల మండలాల పశు వైద్య సిబ్బందితో సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పాడి రైతులకు భరోసా కల్పిస్తూ ప్రభుత్వం ఇటీవల వైఎస్సార్ పశు బీమా పథకం అమల్లోకి తెచ్చిందన్నారు. లబ్ధిదారుని వాటాగా కేవలం 20 శాతం ప్రీమియం చెలిస్తే మూడేళ్లపాటు చెల్లుబాటవుతుందన్నారు. పశువులు, జీవాలు మరణించిన 21 రోజుల్లోనే లబ్ధిదారుని బ్యాంకు ఖాతాలో పరిహారం జమవుతుందని చెప్పారు. ఈ మేరకు రైతులకు సిబ్బంది అవగహన కల్పించి బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. కార్యక్రమంలో పశుసంవర్థక శాఖ డీడీ డాక్టరు వెంకటసుబ్బయ్య, పశు వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

తాళ్లూరు: ఏదైనా ప్రమాదం లేదా ప్రకృతి వైపరీత్యాలతో పశువులు మృతి చెందినప్పుడు రైతులను ఆదుకునేందుకు వైఎస్సార్ పశు బీమా చేదోడుగా ఉంటుందని జిల్లా పశుసంవర్థక శాఖ అధికారి కె.బేబిరాణి అన్నారు. మండలంలోని మాధవరంలో బుధవారం పశు, జీవాల పోషకులకు వైఎస్సార్ పశు బీమాపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఒక కుటుంబానికి గరిష్ఠంగా ఐదు ఆవులు లేదా ఐదు గేదేలు, జీవాలు అయితే 50 గొర్రెలు లేదా మేకలు బీమాలో నమోదు చేసుకోవచ్చని చెప్పారు. దర్శి ఏడీఏ పురుషోత్తమరాజు, తాళ్లూరు, తూర్పుగంగవరం పశువైద్యులు వి.ప్రతాప్‌రెడ్డి, రాంబాబు, వీహెచ్‌ఏలు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష పకడ్బందీగా అమలు చేయాలి



మాట్లాడుతున్న ఎంపీడీఓ శ్రీనివాసరావు

తాళ్లూరు: జగనన్న సురక్ష కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఎంపీడీఓ వై శ్రీనివాసరావు అన్నారు. స్థానిక మండల ప్రజా పరిషత్ సమావేశపు మందిరంలో బుధవారం వలంటీర్లకు, సచివాలయ ఉద్యోగులకు సమావేశం నిర్వహించారు. తహసీల్దార్ కెవీ ప్రసాద్, ఈఓఆర్డీ కేజీఎస్ రాజు తదితరులు పాల్గొన్నారు.

ముండ్లమూరు: ప్రజల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం జగనన్న సురక్ష పథకాన్ని అమలు చేయనుందని ఈఓఆర్డీ రాజశేఖరరెడ్డి అన్నారు. మండలంలోని శింగనపాలెం, కెల్లంపల్లి, పసుపుగల్లు, ముండ్లమూరు గ్రామాల్లో బుధవారం గ్రామ సభలు నిర్వహించారు. సర్పంచ్‌లు గీతాంజలి, బాలసుందరరావు, జమ్ముల గురవయ్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణానికి రూ.15 లక్షలు మంజూరు



నిధుల మంజూరు పత్రం అందజేస్తున్న శివప్రసాద్‌రెడ్డి

కురిచేడు: స్థానిక కొండపై వేంచేసి ఉన్న కోనవల్లభరాయస్వామి ఆలయ రోడ్డు నిర్మాణానికి జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ రూ.15 లక్షలు మంజూరు చేశారు. జెడ్పీటీసీ నుసుం వెంకటనాగిరెడ్డి, మండల మాజీ అధ్యక్షుడు వీరగంధం కోటయ్య, కురిచేడు గ్రామస్తులు బూచేపల్లి వెంకాయమ్మ, శివప్రసాద్‌రెడ్డిలకు సమస్య విన్నవించగానే నిధులు మంజూరు చేసినట్లు ఆలయ కమిటీ తెలిపింది. గంధం గుర్నాథం , షేక్.మస్తాన్, నర్సయ్య, మేరువ నాగిరెడ్డి, గోగులమూడి లింగారెడ్డి, దాసరి రవి, ఊట్ల వెంకటేశ్వర్లు, మెకానిక్ గుర్నాథం, నారు శ్రీనివాసరెడ్డి, బొరిగొర్ల గోవిందు, జోగయ్య ఉన్నారు.

సామాజిక ఆరోగ్య కేంద్రంలో కంటి పరీక్షలు



రోగులను పరీక్షిస్తున్న కంటి వైద్యురాలు

పెద్దదోర్నాల: స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం డిప్యూటీ సూపరింటెండెంట్ భాస్కర్‌కుమార్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించి కంటి పరీక్షలు చేశారు. 55 మంది కంటి సమస్యలతో బాధపడుతున్నట్లు గుర్తించి వారికి చికిత్స అవసరమని నిర్ధారించారు. వారిలో 35 మందిని గుంటూరులోని శంకర్ నేత్రాలయ వైద్యశాలకు ప్రత్యేక బస్సులో తరలించారు. వారికి కంటి శుక్లాలకు సంబంధించిన శస్త్ర చికిత్సలు చేసి తిరిగి మండల కేంద్రానికి చేర్చనున్నట్లు సూపరింటెండెంట్ భాస్కర్‌కుమార్ తెలిపారు. అధిక షుగర్, బీపీలతో బాధపడుతున్న మరో 20 మంది రోగులకు ఉచితంగా మందులు అందజేశారు. వైద్య శిబిరంలో కంటి డాక్టర్ మహేశ్వరి, ఆప్తాలమిక్ అసిస్టెంట్ కవిత పాల్గొన్నారు.

మట్టి నమూనా పరీక్షలు చేయించుకోవాలి

ముండ్లమూరు: రైతులు తమ పొలాల్లో మట్టి నమూనాలు సేకరించి పరీక్షలు చేయించుకోవాలని దర్శి వ్యవసాయ సహాయ సంచాలకుడు అర్జున్‌నాయక్ అన్నారు. మండలంలోని కెల్లంపల్లి రైతు భరోసా కేంద్రంలో రైతులతో సమావేశం నిర్వహించారు. వ్యవసాయాధికారి ఎండీ ఫారుక్, వీఏఏ గిరిబాబు, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్విజ్ పోటీలు



గెలుపొందిన విద్యార్థులకు బహుమతి అందజేస్తున్న ఎంఈవో

పెద్దదోర్నాల: రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో బ్యాంకింగ్ రంగంపై అవగాహన కల్పించేందుకు స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బుధవారం క్విజ్ పోటీలు నిర్వహించారు. మండల స్థాయిలో ప్రథమ బహుమతిని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు పి.వర్షిత, ఎం.యజ్ఞశ్రీ సాధించారు. వీరికి ప్రశంసపత్రంతో పాటు రూ.5 వేల నగదు బహుమతి అందజేశారు. ద్వితీయ బహుమతిని మల్లికార్జునపురం ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు యు.దేవదాస్, కె.తేజస్విని సాధించారు. వీరికి ప్రశంసపత్రం, రూ.4 వేల నగదు బహుమతి అందజేశారు. తృతీయస్థానంలో పెద్ద బొమ్మలాపురం జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు ఎం.తేజ అపర్ణ, ఎస్.స్వాతి సాధించారు. వీరికి ప్రశంసపత్రం, రూ.3 వేల నగదు బహుమతి అందజేశారు. కార్యక్రమంలో ఎంఈవో బి.మస్తాన్‌నాయక్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం పి.శ్రీనివాసులు, ఎస్‌వీ నారాయణరెడ్డి, యేసు, రాజునాయక్, కిరణ్‌కుమార్, గురుబ్రహ్మం, బ్యాంకింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

విత్తనాల దుకాణంలో ఆకస్మిక తనిఖీ



రికార్డులు పరిశీలిస్తున్న నీరజ

దొనకొండ: మండలంలోని నాలుగు విత్తనాల దుకాణాలను యర్రగొండపాలెం సహాయ వ్యవసాయ సంచాలకుడు కె.నీరజ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. జువారీ షాపులో అనుమతులు లేని 150 పత్తి విత్తనాల ప్యాకెట్ల అమ్మకాలను నిలిపివేస్తూ ఆదేశాలు జారీ చేశారు. విత్తనాలను అధిక ధరలకు అమ్మరాదని, కొనుగోలు చేసిన రైతులకు బిల్లులు ఇవ్వాలన్నారు. నకిలీ విత్తనాలు విక్రయిస్తే డీలర్ లైసెన్సు రద్దు చేస్తామన్నారు. లైసెన్సు ఉన్న డీలర్ల వద్దే విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు. వ్యవసాయాధికారి ఎస్.లక్ష్మీనారాయణ, ఆర్‌బీకే సిబ్బంది పాల్గొన్నారు.

చిరుధాన్యాల సాగు పెంపే లక్ష్యం

తాళ్లూరు: చిరుధాన్యాల సాగు పెంపు లక్ష్యంగా ప్రతి రైతు పాటు పడాలని దర్శి ఏడీఏ కె. బాలాజీ నాయక్ అన్నారు. మండలంలోని బెల్లంకొండవారి పాలెంలో బుధవారం కొర్ర మినికిట్స్ పంపిణీలో ముఖ్య అతిథిగా మాట్లాడారు. కొర్ర 80 రోజుల్లో చేతికి వస్తుందని, మంచి గిట్టుబాటు ధర ఉందని చెప్పారు. సర్పంచ్ పీఎస్ శ్రీకాంత్‌రెడ్డి, ఎంపీటీసీ జీఎస్ సరస్వతి, వ్యవసాయాధికారి ప్రసాదరావు, వీఏఏ భార్గవి, జెడ్‌బీఎన్ఎఫ్ పి.నరసింహులు పాల్గొన్నారు.